ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

## హైదరాబాద్-విజయవాడ
# రహదారి పునరుద్ధరణ

వాహనాలకు
అనుమతి
ఇవ్వడంతో
రాకపోకలు



2లో..

సంపుటి: 2 | సంచిక: 145 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 3 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# వరద బాధితులకు ప్రభుత్వం అండ

## రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం



విపత్తు సాయం కోసం కేంద్రాన్ని అర్థించాం
విపక్ష బిఆర్ఎస్ బురద రాజకీయాలు చేయడం సరికాదు
కెటిఆర్ ట్విట్టర్ విమర్శలు సరికాదు
ఖమ్మంలో పర్యటించి పరిస్థితిని సవీరీక్షించిన సిఎం రేవంత్

ఖమ్మం, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉ ంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉ ండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగిందని అన్నారు. ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, ఖమ్మం విపరీతంగా నష్టపోయిందని అన్నారు. ప్రజల ఆస్తులతో పాటు, ప్రభుత్వ ఆస్తులను విపరతీంగా నష్టపోయామని అన్నారు. ఈ విపత్తును జాతీయ విప్తతుగా ప్రకటించాలని అన్నారు. విపత్త నిధి నుంచి సాయం అందించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఇకపోతే విపక్షనాయులు బురద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని సిఎం తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల ..మిగతా 2లో





## వరద ప్రాంతాల్లో పర్యటించండి

వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి
ప్రధానికి సిఎం రేవంత్ లేఖ
వరదలపై అధికారులు, మంత్రులతో సవిరీక్ష
చనిపోయిన కుటుంబాలకు సాయం 5 లక్షలకు పెంపు
పశువులకు సాయం 30 నుంచి 50వేలకు పెంపు
మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5వేలకు పెంచుతూ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సవిరీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ..మిగతా 2లో

## వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

### ట్విట్టర్ ద్వారా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): భారీ వర్షాల కారణంగా ముంచెత్తిన వరదల సమయంలో సహాయక చర్యలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా వరదలో రాణి గారు , వారి ముగ్గురు పిల్లలు చిక్కుకుంటే ప్రభుత్వం స్పందించదు. మధిర నుంచి వారి బంధువులు గజ ఈతగాళ్లని రప్పించి వారే ప్రాణాలు కాపాడుకోవాలి. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంటే.. ఒక జేసీబీ డ్రైవర్ సోదరుడు తన ప్రాణాలకు తెగించి 9 మంది ప్రాణాలను కాపాడాలి. ధైర్యం చెప్పి రక్షించాల్సిన మంత్రులు, చివరికి దేవుడే దిక్కు అని చేతులెత్తేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.25 లక్షల నష్టపరిహారం డిమాండ్ చేస్తారు. ఇప్పుడు ..మిగతా 2లో



## రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

### 20 నిమిషాల్లోనే లోన్లు

7 పథకాలకు రూ.14 వేల కోట్లు కేటాయింపు

కేంద్ర మంత్రివర్గ నిర్ణయిం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): దేశంలోని రైతులందరికీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 20 నిమిషాల్లోనే రైతులకు రుణాలు అందించనున్నట్లు కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని 7 పథకా లకు దాదాపు రూ.14 వేల కోట్లను కేటాయిస్తూ.. కేంద్ర మంత్రివర్గం నిర్ణయిం చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వ్యవసాయానికి టెక్నాల జీని జోడించడం తోపాటు, రైతులకు సత్వర రుణాలు ..మిగతా 2లో





## హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

మరోమారు
అక్కు వెళ్లగక్కిన బంగ్లాదేశ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశా నికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కా లిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ విరీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ విరీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించ డానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని ..మిగతా 2లో

## ఐరెస్ట్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్టు ప్రధాని మోడీ ప్రశంసించి

# దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచన

తెలంగాణ ప్రభుత్వం, ట్రిపులటీ, ఇంటెల్ సంయుక్త కష్టానికి ప్రతిఫలం

రాష్ట ఐటీ శాఖా ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ 27వ ఫౌండేషన్ డే కార్యక్రమం



త్రిబుల్ ఐటీ పూర్వ విద్యార్థి పాలూరి మనోహర్ తల్లిదండ్రులకు అవార్డు అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, త్రిబుల్ ఐటీ డైరెక్టర్ పి జే నారాయన్

హైదరాబాద్, సెప్టెంబరు 2(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వం, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్, ఇంటెల్ సంస్థ సంయుక్తంగా రూపొందించిన 'ఐరెస్ట్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్ట్'ను దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించడం తో పాటు దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖా ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఎటీ ప్రాంగణంలో ట్రిపుల్ ఐటీ 27వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం, ట్రిపుల్ ఐటీ, ఇంటెల్ సంస్థల సంయుక్త కృషికి ఈ ప్రశంస నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ అనేక పారమితులపై అత్యధిక ర్యాంకుల్ని కలిగి ఉండటం, ముఖ్యంగా ఏఐలో దేశంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్లలో ఒకటిగా పరిగణించబడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్లో ఉండడంతో తెలంగాణ ప్రభుత్వం గర్విస్తోందన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పిజే నారాయణన్ మాట్లాడుతూ... ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ సిల్వర్ జూబ్లీ వేడుకల గ్రాండ్ ఫినాలే ఈరోజుతో ముగిసింద న్నారు. మా పూర్వ విద్యార్థుల సంఘం ఎంతో బలమైన బృందాన్ని కలిగి ఉందన్నారు. తమ వృత్తిలో రాణిస్తూ సమాజానికి, ఇన్స్టిట్యూట్కు గణనీయమైన సేవలను చేసిన పూర్వ విద్యార్థులకు అవార్డులతో సత్కరించాలని నిర్ణయించామని గుర్తు చేశారు. అనంతరం నోటి క్యాన్సర్ గుర్తింపు, కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీ, ప్రకృతి సంభాషణ కోసం ..మిగతా 2లో

## బీజేపీ సభ్యత్వ నమోదు

# ప్రారంభించిన ప్రధాని

పార్టీ ప్రధాన కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమం 'సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. ఢల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్రనేతలు పాల్గొన్నారు. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ అని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొ న్నారు. ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలను ..మిగతా 2లో

# వరద బాధితులకు ప్రభుత్వం అండ



మొదటి పేజీ తరువాయి...

వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్లారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. వెంకయ్యనాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు చేయడం సరికాదని మండిపడ్డారు.తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా వానలు పడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి బాధితులను పరామర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలను రేవంత్ పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా విరీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. సాగర్ ఎడమ కాల్వకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. కరుణగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో..వరద బాధితులను పరామర్శించారు. రాజీవ్ గృహకల్పలో వరద బాధితులకు రేవంత్ పరామర్శించారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జి దగ్గర చిక్కుకున్న 9 మంది..బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో వరదలపై సవిరీక్షించారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వరద ప్రజల బతుకుల్లో విషాదం నింపిందని చెప్పారు. ప్రజా కష్టాలు తీర్చేందుకు మంత్రులు, అధికారులు..నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి పొంగులేటి నిరంతర సవిరీక్ష చేస్తున్నారని చెప్పారు. వరదను నియంత్రించేందుకు ఖమ్మంలో రీటైనింగ్..వాల్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వివరించారు. రీటైనింగ్ వాల్ కోసం రూ.650 కోట్లు కేటాయించామని అన్నారు. రీటైనింగ్ వాల్ పూర్తికాకుండానే ఖమ్మంలో వరదలు వచ్చాయని అన్నారు. 70 ఏళ్లలో 40 సెం.విరీ. వర్షాన్ని ఖమ్మం ప్రజలు చూడలేదని చెప్పారు. బాధితులకు నిత్యావసరాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇంతటి వరద చూడలేదని మంత్రి పొంగులేటి అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎప్పుడో 85 ఏళ్ల క్రితం మున్నేరు వద్ద 35అడుగుల మేర ప్రవహించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మళ్లీ ఇప్పుడు 35అడుగులు మున్నేరు నీటి మట్టం దాటిందని చెప్పారు. మున్నేరు ప్రళయం దాటికి వేలకోట్ల నష్టం జరిగిందని అన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం కోసం హెలికాప్టర్ తెప్పించే ప్రయత్నం చేశామని గుర్తుచేశారు. వాతావరణం అనుకూలించక సాధ్యం కాలేదని తెలిపారు. ఈ వరదలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రాణ నష్టనివారణ చర్యలు తీసుకున్నాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా యంత్రాంగం ప్రాణాలు పెట్టి శ్రమించారు. సీఎం తాత్కాలిక నష్ట పరిహారం ప్రకటించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు.మున్నేరు పరివాహక ప్రాంతంలో ఇంత వరద ఎప్పుడూ చూడలేదు. వరదలకు రూ.వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. సీఎం కేంద్రం సాయం కోరదామన్నారు. ప్రతిపక్షాలు చేతనైతే మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో అతి తక్కువ సమయంలో 46 సెం.విరీ వర్షం కురిసింది. 24 గంటల్లో ఖమ్మంలో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తాం. అన్ని శాఖ సమన్వయంతో సహాయక చర్యలు చేపడతాం. వరద బాధితులు కుదుటపడేంత వరకు అధికార యంత్రాంగం శ్రమించాలని సూచించారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం కింద బాధిత కుటుంబాలకురూ. రూ. 10 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాజకీయం చేయాలని తాను మాట్లాడటంలేదని చెప్పారు. వరదలను కూడా ప్రతిపక్ష పార్టీలు రాదంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. శవాల విరీద పేలాలు ఎరుకున్నట్లు ప్రతిపక్ష పార్టీలు చిల్లర రాజకీయం చేస్తున్నాయని విమర్శలు చేశారు. వరదల్లో చిక్కుకున్న వారికి భరోసా ఉండాల్సింది పోయి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయన్న÷ర్ అయ్యారు. బీఆర్‌ఎస్ నేతలు పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఇంత భారీ ఎత్తున మున్నేరు ప్రమాదకర స్థాయిలో ప్రవహించలేదని చెప్పారు. చాతనైతే మంచి సూచనలు ఇవ్వండి రెచ్చగొట్టే ప్రయత్నం చెయొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు. ఖమ్మం జిల్లాలో ఊహించలేని స్థాయిలో నష్టం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ అధికారులు నష్టం అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. మున్నేరుకు ఈసారి కవినివి ఎరగని ప్రళయం వచ్చిపడిరదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇది అనుకొని ఊహించని ఉప ద్రవమని తెలిపారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా అతి తక్కువ సమయంలో 47సెం. విరీ వర్ష పాతం ఖమ్మంలో కురిసిందని చెప్పారు. రెండంతస్తుల బిల్డింగ్?లు కూడా నీట మునిగాయని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో ఏపీ నుంచి నేవి హెలికాప్టర్ తెచ్చే ప్రయత్నం చేశామని అన్నారు. కానీ వాతావరణం అనుకూలించ అది సాధ్యపడలేదని చెప్పారు. దురదృష్టవశాత్తు పాలేరులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. పేద కుటుంబాల గూడు చెదిరిందని అన్నారు. నష్టం తీవ్రత పెద్ద ఎత్తున ఉందని చెప్పారు. రోడ్లు డ్యామేజ్ అయ్యాయి, పెద్ద ఎత్తున కరెంట్ స్తంభాలు నేలకొరిగాయని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలు కుదట పడేవరకూ సహాయక చర్యల అందజేయాల్సి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిరచారు.



## వరద ప్రాంతాల్లో పర్యటించండి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధాన మంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలిపారు.

## ఐరెస్ట్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్టు ప్రధాని మోడీ ప్రశంసించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచన

మొదటి పేజీ తరువాయి...

జియోస్పేషియల్ సొల్యూషన్స్, భూకంపం, డ్రోన్ ఆధారిత బిల్డింగ్ సేఫ్టీ అసెస్మెంట్స్, బ్రేయిస్వ్యాపింగ్, షేప్ షిఫ్టింగ్ డ్రోన్లు, ఆర్నిథాప్టర్ లాంగ్వేజ్ కోసం ఏఐని ఉపయోగించడం నుంచి రూపొందించిన వాటి గురించి రూపొందించిన ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు, అధికారులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**'పూర్వ విద్యార్థులకు అవార్డుల ప్రధానం.**

ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్లోని పూర్వవిద్యార్థులకు అత్యుత్తమ అవారుల ప్రధానం కార్యక్రమంలో భాగంగా 2024గాను అలుమిని ఔట్ స్టాండింగ్ సర్వీస్-2024 అవార్డును ఇద్దరు పూర్వ విద్యార్థులకు అందించారు. పూర్వవిద్యార్థులు విప్పుటికేడియా సౌజన్యలంకా ఇద్దరు ట్రిపుల్ ఐటీ పూర్వవిద్యార్థులు గా చేసిన సేవలను గుర్తించి వారికి ఈ అవార్డుకు ఎంపిక చేయడంతో వారికి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖా ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పిజె నారాయణన్ చేతుల మీదుగా అందించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ప్రధాని

మొదటి పేజీ తరువాయి...

జేపీ నడ్డా స్వాగతించారు. దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బీజీ షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు విచ్చేశారని అన్నారు. ఆయన మనందరికీ స్ఫూర్తి, రోల్ మోడల్ అని ప్రశంసించారు. సంఘటన్ పర్వ్ ఎప్పుడు జరిగినా, ఎన్నడు అవసరమున్నా తన బిజీ సమయంలో కూడా ఆయన కొంత సమయం వెచ్చిస్తుంటారని చెప్పారు. అమిత్‌షా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్నపుడు కూడా సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రాధాన్యతనిచ్చే వారని గుర్తుచేశారు. సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతోందని, 88 00 00 2024కు మిస్డ్ ఫోన్ కాల్‌తో సభ్యులు కావచ్చని బీజేపీ ఒక ట్వీట్‌లో తెలిపింది. పార్టీ సీనియర్ నేత అమిత్‌షా సైతం సోమవారం ఉదయం ఒక ట్వీట్‌లో బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ రోజు ఎంతో కీలకమైన, శుభదినమని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద, శక్తవంతమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ, జేపీ నడ్డా ప్రారంభిస్తున్నారని తెలిపారు. బీజేపీ శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీని సరికొత్త శిఖరాలకు (సభ్యత్వ నమోదును) తీసుకువెళ్లాలని కోరారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డు సభ్యులకు ఘన సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం)గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సభ్యులుగా విశ్వఘ్నా ఆచారి నియామకం జరిగిన సందర్భంగా సోమవారం గద్వాలలో ఆయనను జర్నలిస్టు లోకేష్ చారి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎంకే ప్రవీణ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వఘ్న ఆచారి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## హైదరాబాద్-విజయవాడ రహదారి పునరుద్ధరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): ఏపీలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ముఖ్యంగా విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎంతగానో ఇబ్బందిపడ్డారు. వరదల రోడ్లపైకి రావడంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలు కూడా నిలిచిపోయాయి. దాదాపు 30 గంటల తర్వాత ఉపశమనం దక్కింది. రాకపోకలు పునరుద్ధరణ జరిగింది. విజయవాడ %-% హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద వరద ప్రవాహం తగ్గింది. దీంతో ఒక్కొకటిగా వాహనాలను అధికారులు అనుమతి ఇస్తున్నారు. గడిచిన 30 గంటలుగా జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిన విషయం తెలిసిందే. నిన్న మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై నిలిచి ఉండడంతో అధికారులు అనుమతి ఇస్తున్నారు.

## వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం): రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటారా?. ప్రతిపక్షాలు ఎన్ని ప్రజాసమస్యలు ఎత్తిచూపినా స్పందించరు. వరదలతో సతమతమవుతున్న ప్రజలు సాయం కోరితే లాఠీచార్జీలతో వారిని హింసిస్తారా?. సిగ్గు తెచ్చుకోండి ముఖ్యమంత్రి గారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. సెక్రటేరియట్‌లోని వరద సహాయ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఆదివారం నుంచి ఇప్పటి వరకు 120 ఫిర్యాదులు అందాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా నుంచే వచ్చాయి. ఆయా జిల్లాల్లో పరిస్థితుల మేరకు ఇప్పటి వరకు 69 పునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు 2,761 మందికి పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించారు.



## ప్రజలు ఇబ్బందుల గురి కాకుండా నీటి కాలువ ప్రణాళికలు రూపొందించండి: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర(చిన్న చింతకుంట) నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో చెరువు అలుగు పారి గ్రామంలోని దళిత కాలనీలోకి నీరు వెళ్లడంతో అలుగు నీరు వెళ్లే కాల్వను అధికారులతో కలసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... వరదలకు మరోసారి కాలనీలోకి నీరు వెళ్లకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.




శ్రీసాయి కంప్యూటర్స్ షాప్ లో క్యాష్ కౌంటర్ చెక్ చేస్తున్న అనుమానితుడు

## జిల్లా కేంద్రంలో దొంగల బీభత్సం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. గడ్డపారలతో షెటర్లను ఎత్తి, దుకాణాల్లోకి చొరబడిన దొంగలు అందినకాడికి దోచుకున్నారు. వివరాలకు వెళ్లితే... గద్వాల పట్టణం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ కాంప్లెక్స్ లోని శ్రీసాయి కంప్యూటర్ షాప్ షెటర్ ను గడ్డపారతో ఎత్తి క్యాష్ కౌంటర్ లో ఉన్న రూ.35వేల నగదును ఎత్తుకెళ్లారు. అలాగే కృష్ణవేణి చౌరస్తా సమీపంలో గల శేషన్ గౌడ్ కాంప్లెక్స్ లో గల గరుడ మొబైల్ దుకాణంలోకి చొరబడి కౌంటర్‌లో చెక్ చేయగా ఏమి దొరకపోవడంతో అక్కడ నుంచి పక్కనే మరో దుకాణం షెట్టర్ ను ఎత్తగా దుకాణంలో ఏమి దొరకకపోవడంతో వెనుదిరిగారు. అలాగే కృష్ణవేణి చౌరస్తాలో గల పాన్ షాపులో చోరికి యత్నించాడు. అంతకుముందు సుంకులమ్మ మెట్టు కాలనీలో ఇండ్ల తలుపులు కొట్టడంతో కాలనీవాసులు కేకలు వేయడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. చోరికి యత్నించిన దొంగ కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి కంప్యూటర్స్ దుకాణం షెట్టర్ ను గడ్డపారతో పగులగొట్టి, దుకాణంలోకి చొరబడి క్యాష్ కౌంటర్ లో ఉన్న నగదును, దుకాణాని పరిశీలన మొత్తం సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. పట్టణ ప్రధాన రోడుల్లోని పలు దుకాణాల్లోనే దొంగతనాలు జరగడంతో పట్టణవాసులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాలకు చేరుకున్న పోలీసులు పలు ఆధారాలను సేకరించారు. దొంగతనాల ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## నిరుపేదలకు వైఏస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి: చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు మరువలేనని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కొనియాడారు. సోమవారం స్వర్గీయ ఉమ్మడి ఏపీ సీఎం డాక్టర్ వైయస్సార్ 15 వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 11 బి బ్లాక్ వద్ద పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనంద్ తెట్టబవి, ఇతర నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో వైస్సార్ లోటు తీరనిది అని అన్నారు. వైస్సార్ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డీ దేవేందర్ రెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, మాయ బాలబర్సయ్య, వంగూరి శరత్ రెడ్డి, జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, కుమార్, ఇర్మయ్య, సులోచన, దేవేడ్, రాజు, సురేష్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయం 10వ వ్యవస్థాపక దినోత్సవం

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 10 వ వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 3వ తేదీన నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘు రామి రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరగనున్న వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి జే రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం. రఘునందన్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. 2014లో ఏర్పాటైనప్పటి నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అనేక ఉన్నత శిఖరాల్ని అందుకుందని రఘురామిరెడ్డి వివరించారు. ఈ పదేళ్లలో 5 కొత్త వ్యవసాయ కళాశాలలు, ఒక ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల, 4 వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్ని ప్రారంభించినట్లు తెలిపారు. సీట్ల సంఖ్యను 1360 కి పెంచడం జరిగిందన్నారు. అమెరికాలోని అబర్న్ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ లో పీజీ కోర్సు అభ్యసించేందుకు విద్యార్థులకి ఓవర్సీస్ ఫెలోషిప్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యల వల్ల 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ, అనుబంధ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 37 వ స్థానాన్ని సాధించిందని వివరించారు. 2017 లో ఐ సీ ఏఆర్ ప్రకటించిన ర్యాంకుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో 6వ స్థానంలో నిలిచింది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 పరిశోధన స్థానాల ద్వారా అన్ని ప్రధాన పంటల్లో విస్తృత పరిశోధనలు చేపడుతున్నట్లు తెలిపారు. వరి, మొక్కజొన్న, జొన్న, అపరాలు వంటి ప్రధాన పంటల్లో ఇప్పటివరకు 67 నూతన వంగడాలని విడుదల చేశామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా-వరి వంగడం జాతీయస్థాయిలో బాగా ఆదరణ పొందిందని తెలిపారు.



రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం


రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి

దేశంలోనే తొలిసారిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డ్రోన్ అకాడమీని నెలకొల్పిందని రఘురామి రెడ్డి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం కి చెందిన తాండూర్ కంది జీఐ గుర్తింపును సాధించిందని రఘురామి రెడ్డి తెలిపారు. వ్యవసాయంలో స్టార్టప్ ల్ని ప్రోత్సహించేందుకు ప్రారంభించిన అగ్రి హబ్ మంచి పురోగతి సాధిస్తుందన్నారు. 9 డాట్ కేంద్రాలు, 8 కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రాష్ట్ర రైతాంగానికి విస్తృతంగా విస్తరణ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ విభాగం, రాష్ట్ర వ్యవసాయ శాఖ కలిసి రూపొందించిన 'రైతు నేస్తం' అనే ప్రత్యక్ష చర్చా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీ, 2024న ప్రారంభించారని రఘురామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకూ 556 రైతు వేదికల్ని అనుసంధానం చేసి సుమారు లక్ష 30 వేల మంది రైతులకి సలహాలు, సూచనలు అందించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భవిష్యత్తులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు పునరంకితం అవుతామని రఘురామి రెడ్డి ప్రకటించారు. 10వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలువురు రైతులకు, బోధన, బోధనేతర సిబ్బందికి అవార్డులను అందజేయనున్నారు.


ప్రజావాణిలో తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అందచేస్తున్న బుద్వేల్ వాసీ

## ప్రజావాణికి రెండు దరకాస్తులు

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం): సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కేవలం రెండే రెండు దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఒకటి తమ ఇంటికి ఎక్కువగా ఉన్న ఆస్తి పన్ను తగ్గించాలని, తమకు ఇంటి నెంబర్ ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తు చేసుకున్నామని దానిని క్యాన్సల్ చేయాలని వచ్చిన దరఖాస్తులు మాత్రమే.

**ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి :**

రాజేంద్రనగర్ సర్కిల్ లో ప్రజలకు ఎలాంటి సమస్యలున్న ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే వాటిని పరిష్కరించడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తెలిపారు. రోడ్లు బాగా లేకున్నా , పరిసరాలు శుభ్రంగా లేకపోయినా, ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణిలో లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.




## దేశంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి

### బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ

### భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టాలి.. పార్టీ శ్రేణులకు సూచన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి, కేంద్ర మాజీ హెూం శాఖ మంత్రి ఎల్ కే అద్వానీ ల నాయకత్వంలో పురుడు పోసుకున్న భారతీయ జనతా పార్టీ ప్రజలకు సేవ చేస్తూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం అత్తాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమాని కి బిజెపి రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కొనసాగుతున్న ప్రభుత్వం దేశ సమగ్రత కోసం చేపడుతున్న అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి సభ్యత్వ నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతి బూతులో 200 మందికి పైగా సభ్యత్వం చేయాలని తెలియజేసినారు. 2 వ తేదీ న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కొరకు అందరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు అందరూ 100 మందికి పైగా సభ్యత్వము నమోదు చేయించాలని కోరినారు. అత్తాపూర్ డివిజన్ లో ఇంటింటికి వెళ్లి 20వేల మందితో ప్రతి ఒక్కరితో సభ్యత్వము చేయించాలన్నారు. సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక పండుగ లా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, మల్లారెడ్డి,సుదర్శన్ ప్రసాద్ తివారి, రాచూరి రాజశేఖర్, కుక్కునూరి కిరణ్ చారి, రావుల జగన్, శెట్టిగారి శేఖర్, అమృత, శశికాంత్ శర్మ, కే. బాలకృష్ణ, మ్యాడం రాము, ఎస్. యాదగిరి రెడ్డి, విజయ్ రావుత్, ఎస్. రామ్ గోపాల్ యాదవ్, ఉమా శంకర్, అశోక్ కుమార్, దేవేందర్, కప్లేగూడెం బాలకృష్ణ , యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న విత్తన పరిశ్రమలు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంతో విత్తన కంపెనీల అవగాహన ఒప్పందం

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం):మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలకు జాతీయస్థాయిలో మార్కెటింగ్ కల్పించడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కర్నూలుకు చెందిన చక్రా సీడ్స్ అలాగే సాయికృష్ణ సీడ్స్ కంపెనీలు సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి కంపెనీ ప్రతినిధులు అవగాహన పత్రాలపై సంతకాలు చేసి ఒకరికొకరు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు అలాగే, చక్రా సీడ్స్, సాయికృష్ణ సీడ్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డిహెచ్ఎం- 206 హైబ్రిడ్ మొక్కజొన్న రకానికి జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఆయా సంస్థలు కృషి చేయనున్నాయని రిజిస్ట్రార్ డాక్టర్ రఘురాం రెడ్డి అన్నారు. అధిక దిగుబడి నిచ్చే ఈ డిహెచ్ఎం 206 హైబ్రిడ్ హెక్టార్కు 10 టన్నుల వరకు దిగుబడి రానున్న ఇవన్నీ అన్నారు అలాగే చార్కోల్ రాట్ తెగులను తట్టుకొని హైబ్రిడ్ గా ఇది ప్రాచుర్యం పొందింది. జాతీయ స్థాయి ఆమోదంతో ఈ నూతన హైబ్రిడ్ హైబ్రిడ్ ను విశ్వవిద్యాలయం విడుదల చేసింది. ఈ హైబ్రిడ్ ఉత్తరభారత దేశంలోని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, జార[illegible]ండ్, బీహార్, ఒడిస్సా వంటి రాష్ట్రాలకు ఎంతో అనుకూలమని రిజిస్టర్ అన్నారు. రాజేంద్రనగర్ లోని మొక్కజొన్న పరిశోధన కేంద్రం నుంచి విడుదలైన డి హెచ్ఎం- 117, డిహెచ్ఎం-121 వంటి హైబ్రిడ్ వండాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు గతంలో 43 సంస్థలతో అవగాహన ఒప్పందాలు నేర్చుకోవడం జరిగింది.


పత్తి కుంటను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

## నిమజ్జనానికి పత్తి కుంటను సిద్ధం చేస్తున్న అధికారులు

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం) : ఈనెల 7వ తేదీన వినాయక చవితి పర్వదినం ఉండడంతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే రాజేంద్రనగర్ సమీపంలోని హనుమాన్ నగర్ పత్తి కుంటను జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం శుభ్రం చేయించారు. చెరువు చుట్టూరా ఉన్న వ్యర్థాలను తొలగించారు. చెరువును ఆనుకొని గతంలో నిర్మించిన కొలను శుభ్రం చేసే పనులకు శ్రీకారం చుట్టారు. నిమజ్జనాలు జరిగే నాటికీ పూర్తిస్థాయిలో చెరువు ను శుభ్రం చేస్తామన్నారు. వినాయక నిమజ్జనాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తెలిపారు.



పత్తి కుంట వద్ద డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న పి ఉపేందర్ రెడ్డి

## రాజేంద్రనగర్ డివిజన్‌లో పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం చేపట్టాలి

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ లో బీజేపీ 20 వేల మంది తో సభ్యత్వం చేయించాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పర్ పల్లి లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి. బాబురావు అధ్యక్షత న జరిగిన సభ్యత్వ నమోదు ప్రేపరషన్ మీటింగ్ కు ఇంచార్జి గా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ డివిజన్ కు 20వేల సభ్యత్వ టార్గెట్ ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతి బూత్ కు 400 మంది కి తగ్గకుండా సభ్యత్వం చేయాలన్నారు. బీజేపీ పార్టీ లో చేరడానికి యువత సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు రాజేంద్రనగర్ డివిజన్ లో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ ని ఆదరించారని, మంచి మెజారిటీ ని అందించారని గుర్తు చేసారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జి బొక్క బాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి సత్యనారాయణ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్. విఠల్, కీర్తి శ్రీనివాస్, పవన్ రాజ్ , మల్లేష్ చారి, జి పద్మావతి, ఆర్. రాకేష్ గౌడ్, ప్రకాష్ నాయక్, హర్షిత్ రెడ్డి, పవన్, రాజ్ పాల్ రెడ్డి, రమాకాంత్ , వెంకటేశ్వర్లు తదిదరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## అమ్మవారి ఆశీస్సులు భక్తులకు ఎల్లప్పుడూ ఉంటాయి: దాసోజు శ్రీనివాస చారి

### మధుబన్ కాలనీ శ్రీ విజయకనకదుర్గ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం...

### ఆలయంలో ప్రతి అమావాస్య రోజు అన్నదానం

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమాలు

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 02(ప్రభాత ఉదయం)అన్నం పరబ్రహ్మ స్వరూపమనిఅన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని శ్రీ విజయ కనకదుర్గ దేవాలయం ప్రతినిధులు దాసోజు శ్రీనివాస్ చారి, సతీష్ లు పేర్కొన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలోని శ్రీ విజయ కనకదుర్గ దేవాలయంలో ప్రతి అమావాస్య రోజు అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు దాసోజు శ్రీనివాస్ చారి,సతీష్ లు పేర్కొన్నారు.సోమవారం అమావాస్యను పురస్కరించుకొని దేవాలయంలో మధ్యాహ్నం నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రతి నెల దేవాలయంలో అన్నదానం చేయడానికి భక్తులు తమ శక్తి కొలది విరాళాలను స్వీకరించబడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు స్థానికులు పాల్గొన్నారు.

## జెడ్పీ మాజీ చైర్మన్ రత్నంకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

శంషాబాద్,సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్. చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు కేఎస్ రత్నం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కె ఎస్ రత్నం జన్మదినం సందర్భంగా ఆయన నివాసగృహం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కోలాహలంగా మారింది. చేవెళ్ల నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు బొడ్డు మనోహర్, ప్రభాత ఉదయం దినపత్రిక ఎడిటర్ కోట్ల చంద్రకాంత్ వడ్ల రవీందర్ చారి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేఎస్ రత్నం నివాస గృహంలో ఆయనకు శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.


మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జర్నలిస్టులు


సమావేశమైన సెంట్రింగ్ కార్మికుల అసోసియేషన్ ప్రతినిధులు

## సెంట్రింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: యూనియన్ అధ్యక్షుడు అడికే మల్లేష్

### భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులు యూనియన్ నిబంధనలు పాటించాలి.

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రభాత ఉదయం) ప్రతి నెల అమావాస్య రోజున సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో జరిగే సమావేశానికి గుత్తేదారులు తప్పని సరిగ హజరుకావాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ భవన నిర్మాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడికే మల్లేష్ పేర్కొన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని దుర్గానగర్ లోని సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో కాంంట్రాక్టర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడికే మల్లేష్ మాట్లాడుతూ...నెల రోజులలో ఒక్క అమావాస్య రోజున మన సెంట్రింగ్ పనులు నిలిపివేయడం అందరికి మంచిదని తెలిపారు.అమావాస్య నాడు సెంట్రింగ్ కార్మికులకు సెలువుగా ప్రకటించుకోవాలని పిలుపునిచ్చారు.యూనియన్ లో సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకుంటామని అన్నారు.ప్రతి అమావాస్య రోజున డివిజన్లో ఉన్న సెంట్రింగ్ గుత్తేదారులు యూనియన్ కార్యాలయంలో తమ సమస్యలను చర్చించుకోవాలని అన్నారు. సమస్యను అందరు కలిసి పరిష్కరించుకునే అవకాశం కల్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు ఎస్.శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పి. అశోక్,సహాయ కార్యదర్శి జి.వెంకటేష్,ఎం.దేవప్ప, ఎస్.బాల్రాజ్ సలహాదారులు ఎం.దర్శన్ స్థానిక గుత్తేదారులు పాల్గొన్నారు.

# రోగులను దోచుకుంటున్న ప్రయివేటు ల్యాబ్‌లు డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం)రోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో రోగులను దోచుకుంటున్న ప్రైవేటు ల్యాబ్ ల గుర్తింపు రద్దు చేసి రెఫర్ చేసే డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యలేమీ దోమల కారణంగా ప్రజలు ఆసుపత్రుల పాలు అవుతున్నారని సిపిఎం బృందం గత 3 రోజులుగా పట్టణంలోని వివిధ ప్రధాన ఆసుపత్రులు ల్యాబ్ లు ఐన వెన్నెల, బిందూ సాగర్, ఆదిత్య రాఘవేంద్ర, సాయికృప, విజయ భాస్కర్ రెడ్డి, పెంచలయ్య స్రవంతి సెంట్రల్, నిది,విజయ్ ఆపిల్ యువి ల్యాబ్ తదితర రోగ నిర్ధారణ కేంద్రాలను ఆసుపత్రులను విజిట్ చేసి రోగులతో మాట్లాడిన సందర్భంగా తమ దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని తెలిపారు. డాక్టర్ రెఫర్ చేస్తేనే వ్యాధి నిర్ధారణ చేయాలని కానీ ప్రైవేటు ల్యాబ్ లు సెల్ఫ్ పేరుతో రోగులు వెళితే నేరుగా పరీక్షలు చేసి పంపుతున్నారని తెలిపారు.ల్యాబ్ లలో రిజిస్ట్రేషన్ చేసుకున్న టెక్నీషియన్ కాకుండా అతని మిత్రులు నేర్చుకోవడానికి వచ్చిన వారు ఎక్కువగా పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్ష చేసిన తర్వాత యువి వంటి ల్యాబ్ లు కిట్ లను ఇవ్వటం లేదని కేవలం రిపోర్టు మాత్రమే ఇస్తున్నాయని తెలిపారు. రోగ నిర్ధారణ అనంతరం ఒక ల్యాబ్ కిట్లను అందజేస్తే మరొక ల్యాబ్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆసుపత్రులలోని డాక్టర్ లు డెంగీ లక్షణాలతో వస్తే ముందు ఎలిసా టెస్టు చేసి వ్యాధి నిర్ధారణ ఐన తర్వాత డెంగ్యూ టెస్టు చేయాలని కానీ డాక్టర్లు నేరుగా డెంగ్యూ టెస్టు చేయిస్తున్నారని తెలిపారు. రోగికి అవసరం ఉన్న లేకున్నా అన్ని రకాల పరీక్షలను చేస్తూ రోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు జిల్లా వైద్య అధికారులు లోతుగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ప్రతి ల్యాబ్ లో ఏ పరీక్షకు ఎంత ధరో ధరల సూచిక ఏర్పాటు చేయాలని కానీ మెజారిటీ ల్యాబ్ లు ఈ విధానాన్ని అమలు పరచడం లేదన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల అనంతరం రోగులకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు కేవలం రిపోర్టు లు మాత్రమే ఇస్తున్నారని మిగతా వారికి అడిగితే తప్ప బిల్లులు అసలు ఇవ్వడం లేదన్నారు. నిరక్ష్యరాసులకు అసలు బిల్లులు ఇవ్వడం లేదన్నారు డెంగ్యూ టెస్టు కిట్ కేవలం రూ. 150-200 మాత్రమే పడుతుందని ప్రైవేటు వారు మాత్రం రూ.1200-1500 వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. వ్యాధి నిర్ధారణ చేసే యంత్రాల సామర్థ్యం పై కూడా జిల్లా వైద్య అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వ్యాధి నిర్ధారణ చేసే యంత్రం నైపుణ్యత ఆధారంగా ధరలను నిర్ణయించాలని కానీ ఇష్టారితిలో ఫీజులను వసూలు చేస్తున్నారని విమర్శించారు. వ్యాధి నిర్ధారణ అనంతరం నివేదిక పై %వీణ% పైతాలజిస్ట్ సంతకం చేయాలని కానీ అమలు కావడం లేదన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ నే సంతకం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లాలో వైద్య విధాన పరిషత్ లో జిల్లా వ్యాప్తంగా 132 ల్యాబ్ లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని మరి గ్రామాలలో సైతం పుట్ట గొడుగులలాగా పుట్టుకొచ్చిన ప్రైవేటు ల్యాబ్ లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కొంత మంది డాక్టర్ లు తమ లాభాపేక్ష కోసం రోగులను డయాగ్నోస్టిక్ సెంటర్ లకు పంపి వారిని నిలువు దోపిడి చేస్తున్నారని విమర్శించారు. రోగి బంధువులు లేదా స్నేహితుల ల్యాబ్ ల వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తే డాక్టర్లు



ఒప్పుకోవడం లేదని కచ్చితంగా తాము రేఫర్ చేసిన డయాగ్నోస్టిక్స్ సెంటర్లోనే పరీక్షలు చేయించుకోవాలని హుకుం జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ఏ ఏ ల్యాబ్ లో ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి అనే సమాచారం జిల్లా వైద్యాధికారులు అడగకపోవడం వల్ల ప్రైవేటు ల్యాబ్లు కూడా అందించడం లేదని దీని వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కేసులపై సమగ్రంగా ప్రభుత్వానికి అందించకపోవడం వల్ల ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవడం కూడా కష్టమవుతున్నదని తెలిపారు. కావున తక్షణమే జిల్లా వైద్య అధికార యంత్రాంగం ప్రైవేటు ఆసుపత్రులు ల్యాబ్ లను సందర్శించి గుర్తింపు లేని ప్రైవేట్ ల్యాబ్ లను రద్దుచేసి, ప్రతి ల్యాబ్ లో ధరల పట్టిక ఏర్పాటు చేసే విధంగా అందులో ఎండి పథలజిస్ట్ ఉండే విధంగా వ్యాధి నిర్ధారణ యంత్రం నైపుణ్యత ఆధారంగా ధరలు నిర్ణయించే విధంగా ప్రతి పరీక్షకు బిల్లులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షాన ప్రజల తరపున పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు, డి.శివకృష్ణ, వీరేష్, ఆంజనేయులు, బలరాం, శివ తదితరులు పాల్గొన్నారు.



టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ కు వినతి పత్రం అందజేస్తున్న ఆర్టిజన్ల అసోసియేషన్ ప్రతినిధులు

# సమ్మెలో పాల్గొన్న విద్యుత్ ఆర్టిజన్లకు రీ పోస్టింగ్

### పోస్టింగ్ ఇచ్చిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ కు కృతజ్ఞతలు తెలిపిన అసోసియేషన్ లు

హైదరాబాద్, సెప్టెంబరు 2(ప్రభాత ఉదయం)తెలంగాణా దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ లో పనిచేస్తూ సమ్మెలో పాల్గొన్న ఆర్టిజన్లకు పనిష్మెంట్ కింద ఇతర సర్కిల్ లకు బదిలీ చేసిన వారిని సోమవారం రి పోస్టింగ్ చేశారు. సోమవారం ఈ మేరకు టీజీఎస్పీ డీసీఎల్ సిఎండి ముషారఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టిజన్ సర్వీసెస్ చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొనడం,ఇతర ఉద్యోగులను చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొనేలా ప్రేరేపిం చడం,ఆర్థిక సహాయం అందించడం వంటి దుష్ప్రవర్తన %ఒ.వట% 25.04.2023 ఎఫ్.ఎఫ్.ఎఫ్ 25.04.2023న దుర్వినియోగం చేసిన కొంతమంది(ఆర్టిజన్లు) కళాకారులను సర్వీస్ నుండి తొలగించబడ్డారు. అయితే సంస్థ పనిచేస్తున్న ఆర్టిజన్ల అసోసియేషన్ల విజ్ఞప్తి మేరకు సర్కిల్‌లు,డివిజన్‌లకు కేటాయించబడింది. వారి మాతృ యూనిట్‌లకు స్వదేశానికి తిరిగి వెళ్లడం సూచనలు జారీ చేయబడ్డాయి. 2023 సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన ఆర్టిజన్లను సర్వీసు నుంచి తొలగించారు. టీజీఎస్పీడీసీఎల్ చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొన్నందుకు,ఇతర సహ-ఉద్యోగులను చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొనడానికి,అక్రమ సమ్మెకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రేరేపించినందుకు సర్వీస్ నుండి తొలగించబడిన 89 మంది ఆర్టిజన్‌లను తిరిగి సర్వీసులో చేర్చుకోవడానికి ఉత్తర్వులు జారీ చేసింది. పునఃస్థాపన తర్వాత (తెలంగాణ అత్యవసర ఎసెన్షియల్ సర్వీస్ మెయింటెనెన్స్(ఎస్మా) చట్టం 1971) కేసులను దాఖలు చేసిన 58 ఆర్టిజన్లను ఇతర సర్కిళ్లకు కేటాయించారు. టెస్మా కేసులు కాకుండా దాఖలైన 31 మంది ఆర్టిసేన్‌లను సర్కిల్‌లోని మరొక విభాగానికి బదిలీ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు %ఒ% వ్యక్తులపై నమోదు చేయబడిన క్రమశిక్షణా కేసుల ఫలితాలకు లోబడి ఉ ంటుంది. నిర్దేశించిన ఇతర టర్మ్ %ఒ% షరతుల ప్రకారం,ఉదహరించిన సూచన 5లో, టీజీఎస్పీడీసీఎల్ 80 సంఖ్యల రీ-ఇన్‌స్టేటెడ్ ఆర్టిజన్‌ల తాత్కాలిక హక్కు %ఒ% సీనియారిటీ, సర్వీస్ పుస్తకాలను వారి పేరెంట్ యూనిట్‌లో మార్చడం ద్వారా పేరెంట్ యూనిట్‌లోని జీతాలను సక్రమంగా క్లెయిమ్ చేస్తూ నిర్వహించాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది.పని చేసే యూనిట్ స్థలం నుండి తిరిగి సంబంధిత కళాకారులు యూనియన్‌లు,అసోసియేషన్‌లు వారి మాతృ యూనిట్‌లకు స్వదేశానికి తిరిగి రావడానికి వివిధ ప్రాతినిధ్యాలు అందించ బడ్డాయి. యూనియన్ల కోరిన విజ్ఞప్తి మేరకు పైవారిని స్వదేశానికి రప్పించాలని నిర్ణయించారు. ఆర్టిజన్‌లు వారి మాతృ యూనిట్‌లకు, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, ఇతర సర్కిల్‌లు, డివిజన్‌లకు కేటాయించబడిన పునరుద్ధరణ పొందిన కళాకారులను తిరిగి స్వదేశానికి రప్పించాలని సిఎండి ఆదేశించారు. ఆర్టిజన్లకు పూర్వ స్థానంలో పోస్టింగ్ ఇచ్చిన సందర్భంగా సీఎం డి ముషారఫ్ కు ఈతేహాద్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అలీఖాన్ (షాకీర్), ఉపాధ్యక్షుడు సయ్యద్ కరీమొద్దీన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.నందీశ్వర్, సంయుక్త కార్యదర్శి ఎండి ఖాజా రహమత్ అలీ, తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షౌఖత్‌పాషా, ప్రధాన కార్యదర్శి సాయిలు లు వినతి పత్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను తక్షణమే అమలు చేయాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

### జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కు వినతి పత్రాన్ని అందించిన సీపీఎం నాయకులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ మండల స్థాయిలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పించను దారులకు సకాలంలో పింఛన్లు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా 6 గ్యారంటీలను జాప్యం చేయకుండా వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గత రెండు రోజులుగా వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా చరబండ రాజు నగర్, కళ్యాణ్ నగర్, నవజీవన్ నగర్, సాయి నగర్ పలు బస్తులను అలర్ట్ చేయాల్సిన అవసరం ఉందని జోనల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. అందుకు వెంటనే సానుకూలంగా కమిషనర్ స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాలనగర్ మండల కమిటీ సభ్యులు పి.శంకర్, ఏ.విజయ, దామోదర్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్.

### కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించిన వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్...

### వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

### వైయస్సార్ యువతకు స్ఫూర్తిదాత....

### నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి...

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఎంతగానో అభివృద్ధి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో గల మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మాజీ అధ్యక్షుడు షేర్ సతీష్ రెడ్డి లతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలను కొనియాడారు. సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... యువత దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తులో ఉత్తమ నాయకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బి మరియు ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, బి రమాదేవి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, కార్పొరేటర్ గంధం రాజు, మేకల మైకేల్, రవికుమార్, ఫణీంద్ర, శివ చౌదరి, మొజ్ భాయ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, మారుతి, జోజమ్మ, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి, వనజ, పద్మజ, లక్ష్మి, రేణుక, మమత, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కుమ్మ బాబురావు, వైఎస్ఆర్ అభిమానులు , కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు, యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఇతర అనుబంధ సంస్థలు, భారీ ఎత్తున పాల్గొని వైఎస్ఆర్ కి నివాళులర్పించారు.

పదవి విరమణ చేసిన సీజీఎం మోహన్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్



# పదవీ విరమణ టి జి ఎస్ పి డి సి ఎల్ సీజీఎం మోహన్ రెడ్డిని సన్మానించిన తెలంగాణ ఎలక్ట్రికల్ అసోసియేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 2(ప్రభాత ఉదయం) టీజీ ఎస్పీడీసీఎల్ మెట్రోజోన్ సి జి ఎం మోహన్ రెడ్డి పదవీ విరమణ చేశారు. సోమవారం పదవీ విరమణ చేసిన సిజిఎం మోహన్ రెడ్డి దంపతులను సోమవారం సాయంత్రం ఖైరతాబాద్ చౌరస్తాలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం నర్సిరెడ్డి.గోవర్ధన్ రెడ్డి .రవికాంత్. మీ నక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దమగ్నాపూర్ - పెద్ద వడ్డేమాన్ మధ్య ఉన్న వాగును పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర (చిన్న చింతకుంట), సెప్టెంబర్2(ప్రభాత ఉదయం ) నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ - పెద్ద వడ్డేమాన్ మధ్య ఉన్న వాగు ను ఎమ్మెల్యే జిఎంఆర్ అందరికి పరిశీలించారు. వరద పరిస్థితి గురించి అధికారులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.



నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# ఘనంగా నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చైతన్య రథసారది, స్వర్గీయ నందమూరి హరికృష్ణ జయంతిని పురస్కరించుకొని అట్లూరి దీపక్ ఆధ్వర్యం లో సోమవారం జే ఎన్ టి యు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమా దేవి, ఎస్.కె సత్తార్, పవన్ మార్ని, ఘంటా హేమంత్, చెరుకూరి రవి, కిషోర్ కొర్రపాటి, బొట్టు వంశీ, గురు దత్త చౌదరి, కోటేశ్వర రావు అత్తోట, నవీన్ చౌదరు, చంద్రశేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లి బాధితుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా: మాజీ జడ్పీ చైర్మన్ సరిత





### నిర్వాసితులతో కలిసి గ్రామాన్ని సందర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత

గద్వాల(గట్టు), సెప్టెంబర్2(ప్రభాత ఉదయం)గట్టు మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ కింద ముంపునకు గురైన చిన్నోనిపల్లి గ్రామంలోకి వరదనీరు వస్తుండటంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత చినోన్నిపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామస్థులు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పునరావసం క్రింద షిఫ్టింగ్ చార్జీలు ఇవ్వలేదని, ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో విద్యుత్, తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించ కుండా గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు తమపై ఒత్తిడి తీసుకవస్తున్నారని ఆమె ముందు గ్రామస్థులు తమ ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం అక్కడికక్కడే బాధితుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారి ఈఈ రహీముద్దీన్ లతో చరవాణి ద్వారా సంప్రదించారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు నష్టం జరుగక ముందే,ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చి, వారికి పెండింగ్‌లో ఉన్న బిల్లు లను అందించాలని కోరారు. గతంలో 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని, ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. చిన్నోనిపల్లి గ్రామస్థులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామాల నాయకులు,అధికారులు తదితరులు ఉన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన వెండికొండ

**భక్తులతో కిటకిటలాడిన సిద్దుల గుట్ట .. స్వామివారిని దర్శించుకున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తోకల శ్రీనివాస్ రెడ్డి**

**పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన ఉత్సవ కమిటీ**





శంషాబాద్, సెప్టెంబర్ 2. (ప్రభాత ఉదయం) శంషాబాద్ ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవం శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మారు మ్రోగింది. శంభో శంకర మహాదేవ అంటూ భక్తులు చేసిన నినాదాలతో వెండికొండ ప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శంషాబాద్ వర్తక సంఘం. దాదాపు గత 70 సంవత్సరాలుగా స్వామివారికి శ్రావణమాసం చివరి వారంలో జాతరను జరపడం ఆనవాయితీగా వస్తున్నది. శనివారం స్వామివారి ఉత్సాహ విగ్రహాల ఊరేగింపు ఆది సోమవారాల్లో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా వస్తున్నది. దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ వర్తక సంఘం. జాతర నిర్వాహక సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తూ ఉంటారు. స్వామివారికి అభిషేకాలు. అమృత స్నానం. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండుగ నిర్వహిస్తారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఆది సోమవారాల్లో పంచపక్ష పరమాన్నాలతో భోజనాలను వడ్డిస్తారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్. మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కొలను సుష్మా మహేందర్ రెడ్డి. బండి గోపాల్ యాదవ్..డాక్టర్ ప్రేమ్ రాజ్. గణేష్ గుప్తా. కొత్త నరసింహారెడ్డి. శంకర్ రెడ్డి. చక్రధర్ రెడ్డి. అడియాల అరుణప్ప. మేకల వెంకటేష్ ముదిరాజ్. బండి శ్రీకాంత్ యాదవ్. కొండా పరమేష్ గౌడ్ . మునగాల అమృత రెడ్డి . కోనమొల్ల శ్రీనివాస్. జిల్లపల్లి శ్రీనివాస్.తోకల మురళి యాదవ్. రాహుల్ గాజుల. కొండోజు ప్రకాష్ చారి. వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మడపతి నరేందర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**మాజీ కౌన్సిలర్ కోరిని దయానంద్**



బుద్వేల్ చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఎస్ దయానంద్

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 02(ప్రభాత ఉదయం) స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరిని దయానంద్ (డేవిడ్)అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ చౌరస్తాలో వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరిని దయానంద్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ప్రతి పేద వాడి ఇంటికి ఏదో ఒకటి చేరిందని అన్నారు. బడుగు,బలహీన,పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన మహానీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి..ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు.వైఎస్ రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులకు ప్రయోజనం కలిగేలా ఉచిత విద్యుత్ను అందించారని,విద్యార్థులకు రియంబర్స్మెంట్,108 వాహన సదుపాయం, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, రేషన్కార్డుల జారీ,ఆరోగ్యశ్రీ పథకంతో లక్షలాది మందికి ప్రయోజనం కల్పించినట్లు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనిషిని,మరపురాని మహానేత అన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచిల మారాయని గుర్తు చేశారు.వైఎస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుచ్చారు.వైఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి కొనసాగుతున్నాయని చెప్పారు. నిరుపేదల బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని వివరించారు.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు నాయకులు దేవేందర్ గౌడ్,తదితరులు ఉన్నారు.



దుర్గానగర్ లో సమావేశమైన సెంట్రింగ్ కాంట్రాక్టర్లు

# రైతు గుండెల్లో నిలిచిన దేవుడు డాక్టర్ వైయస్సార్

**మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**

**పాలమూరు ప్రాజెక్టులు వైయస్ పుణ్యమే**



కొత్తకోట, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) రైతు సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు సోమవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కొత్తకోట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ... పేదవాడి,రైతుల ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించి జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులను విస్తరించి కోటి ఎకరాల సాగుభూమితో అన్నపూర్ణ గా విరాజిల్లాలని పట్టుదలతో కృషి చేసారు. రైతులకు ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేయడం, పీకల లోతు అప్పుల్లో మునిగి ఉన్న రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసి రుణ విముక్తి కలిగించారు.పేదరికం లోపంతో గుండె జబ్బుల బారిన పడిన నిరుపేదలకు 'ఆరోగ్యశ్రీ ' తో ఖరీదైన వైద్యాన్ని అందించారన్నారు.108 ద్వారా అత్యవసర అంబులెన్సు వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య కోసం 'ఫీజు రీ -ఇంబర్స్ మెంట్' పథకాన్ని ప్రవేశ పెట్టారు. ముస్లిమ్ మైనారిటీ విద్యార్థులకు 4 శాతం రిజర్వేషన్లతో ఇంజనీరింగ్ విద్యను అందించారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో బీడు పడ్డ పాలమూరు రైతన్న పొలాలకు సాగునీటి ప్రాజెక్టులు అయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, బీమా ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ప్రాజెక్టు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు నిర్మించి పాలమూరు రైతన్నలకు 8 లక్షల ఎకరాల ఆయకట్టు పొలాలకు సాగునీరు అందించిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమే నేడు పాలమూరులో ప్రాజెక్టులు పంట పొలాలు కలకలలాడుతూ పచ్చబడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పి జె బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ బాలనారాయణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఎన్ జె బోయేజ్, పి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామచంద్రయ్య, జెసిపి రాములు, బాదం వెంకటేశ్వర్లు,మాజీ వార్డు మెంబర్స్ గంగు బాల్ రెడ్డి, జే సుభాష్, పి మోహన్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి,గుంత రమణ లక్ష్మయ్య యాదవ్,నరసింహయ్య శెట్టి, సాయిలు యాదవ్, ఎండి ముజీబ్,అంజన్న యాదవ్, ఎండి తయాబ్, జెకె రాజు, పి శంకర్ యాదవ్, భాస్కర్ యాదవ్, ఎండి మతిన్, ఎండి షాకీర్, మొద్దు నవీన్ రెడ్డి, శ్రీనివాసులు, రాములు యాదవ్, ముంత బాలరాజ్, ముంత సాయిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటా

**శుద్ధమైన తాగునీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు.. బాలికలకు బాత్ రూమ్ ల నిర్మాణం.**

**పాఠశాల భవనానికి కొత్త రంగులు వేయించడానికి ముందుకు వచ్చిన సంఘ సేవకుడు సిద్దు రెడ్డి**



శంషాబాద్,సెప్టెంబర్ 2( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ప్రముఖ సంఘ సేవకుడు కందకట్ల సిద్దు రెడ్డి ముందుకు వచ్చాడు. సోమవారం శంషాబాద్ ఇనిస్పెక్టర్ నరేందర్ రెడ్డి. ప్రముఖ సినీ నటుడు బొద్ధం ఇంద్రసేన. కోడి గంటి ప్రశాంత్ రెడ్డితో కలిసి ఆయన పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉంటున్న బాలికలకు బాత్రూం ల సమస్య ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. వీటితోపాటు తాగునీటి సమస్య కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యలను శాశ్వతంగా దూరం చేసేందుకు గాను అవసరమైన బాత్రూంలను నిర్మించడానికి ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులు శుద్ధమైన మంచినీటిని తాగేందుకు వీలుగా వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల భవనం రంగులు వెలిసిపోయి పురాతనంగా కనిపిస్తున్నందున భవనానికి నూతనంగా రంగులు వేయిస్తానని ఆయన ప్రకటించారు. కేవలం సామాజిక స్పృహ తోనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందించేందుకు అయ్యే ఖర్చులను తాను సొంతంగా భరిస్తానని సిద్దు రెడ్డి తెలిపారు. పాఠశాలలో ఉన్న దాదాపు 400 మంది విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నందున వాటిని పరిష్కరించడం కోసం తన వంతు సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదని అయినప్పటికీ కొన్ని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తన సొంత డబ్బులతో వాటిని తీరుస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో....

# ఘనంగా అన్నదాన మహోత్సవం

**భారీ ఎత్తున హాజరైన భక్తులు**



శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 2 ( ప్రభాత ఉదయం ) మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో గల శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభించి మహా హారతి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే ఈ అన్నదాన మహోత్సవంలో బాబుల్ రెడ్డి నగర్ వాసులతోపాటు మార్కండేయ నగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, కాటేదాన్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, సెంట్రింగ్ శంకర్, శివ, శ్రీనివాస్, మల్లేష్, శేఖర్, రాజ్ కుమార్, అశోక్ కుమార్ తదితరులతో పాటు బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకటేష్ తదితరులు



# కార్మికులందరు గుర్తింపు కార్డులు తీసుకోవాలి

## సుంకర రామ్మోహన్



సుంకర రామ్మోహన్

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం): భవన నిర్మాణ రంగంతో పాటు ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ కార్మిక శాఖ ద్వారా అందజేసే గుర్తింపు కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం( సీఐటీయు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంకర రామ్మోహన్ అన్నారు. ఈనెల 3వ తేదీన ఉదయం 9 గంటలకు బుద్వేల్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఈ విషయమై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా హాజరై తమ పేర్లను నమోదు చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అందించే గుర్తింపు కార్డులను తీసుకోవాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఉంటే అనేక సౌకర్యాలు పొందుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే కార్డు తీసుకున్న వారు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. పనిచేస్తున్న చోట ఏదైనా ప్రమాదం జరిగితే వైద్య ఖర్చులు, అకాల మరణం చెందితే కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కార్డు ఉన్న కార్మికుల పిల్లలు చదువు కోసం ఆర్థిక సహకారం , వివాహ శుభకార్యములకు డెలివరీలకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తాదన్నారు. ఇటీవల భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాలకు గురవుతున్న సందర్భాలు అనేకం జరుగుతున్నాయన్నారు. వాటన్నిటిని దృష్టిలోఉంచుకొని కార్మికులు తప్పనిసరిగా కార్మిక శాఖ అందించే గుర్తింపు కార్డులను తీసుకోవాలని సుంకర రామ్మోహన్ కోరారు.

**నేడు దుర్గా నగర్ లో సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమావేశం :**

ఈనెల 3వ తేదీ న దుర్గా నగర్ లో గల సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో జరుగనున్న సమావేశానికి సెంట్రింగ్ గుత్తేదారులు తప్పనిసరిగా హాజరు కావాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఏ మల్లేష్ కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన సెంట్రింగ్ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ శంకరయ్య, పి అశోక్, జి వెంకటేష్ , ఎస్.బాలరాజ్, ఎం దర్శన్, గద్దె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ బాధితురాలికి పరామర్శ



చెన్నమ్మ ను పరామర్శిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తదితరులు

బుద్వేల్, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం): డెంగ్యూ బారిన పడిన రాజేంద్రనగర్ సమీపంలోని హనుమాన్ నగర్ బస్తీలో నివాసం ఉండే చెన్నమ్మ నివాసానికి సోమవారం జీహెచ్ఎంసీ, మెడికల్ విభాగాల అధికారులు వెళ్లి ఆమె ఇంటి పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నమ్మ కు ధైర్యం చెప్పి మందులు వాడాలని సూచించారు. హనుమాన్ నగర్ లో యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ స్ప్రే చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ దక్షిణ మండలం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాస్ రావు, మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్, ఎంటమాలజీ విభాగం ఏ ఈ ఉదయ్ లు పాల్గొన్నారు.

# వర్షాలు తగ్గేవరకు... ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**మురుగునీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



ఉస్మాన్ నగర్ లో ఇళ్ల మధ్య పారుతున్న మురుగు నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



జలపల్లి మున్సిపల్ కమిషనర్తో కలిసి బస్తిలో పర్యటిస్తున్న మాజీమంత్రి.



కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 2 ( ప్రభాత ఉదయం ) రానున్న మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ వర్షాలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో పర్యటించారు, భారీ వర్షాల వలన ఉస్మాన్ నగర్ లో వరద నీటితో పాటు మురుగునీరు కాలనీల వెంట ప్రవహిస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ ఇతర అధికారులతో కలిసి ఉస్మాన్ నగర్ లో పర్యటించారు. స్థానికులను అడిగి వర్ష వలన తలెత్తిన సమస్యలను తెలుసుకున్నారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... మరో రెండు మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. వర్షం తగ్గుముఖం పట్టిన వెంబడే అన్ని విభాగాల అధికారులతో నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సబితా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమావాస్య చీకట్లలో నిండు పున్నమి వెలుగులు నింపిన సబితా ఇంద్రారెడ్డి



పెద్ద చెరువు దగ్గర సెంట్రల్ లైటింగ్ వెలుతురులో మాజీ మంత్రి సబితా రెడ్డి, స్థానిక నాయకులు



మహేశ్వరం, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు చుట్టూ రూ. కోటి 25 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన"సెంట్రల్ లైటింగ్" ను మేయర్ యం.దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి లతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. ఓవైపు నిండు అమావాస్య, మరోవైపు వదలని ముసురు మధ్యన నూతన లైటింగ్ సిస్టం ప్రారంభించడంతో అమావాస్య రోజున ఒక్కసారిగా నిండు పున్నమి వాతావరణం నెలకొంది. సబితమ్మ అంటేనే నిండు జాబిలమ్మ అంటూ నాయకులు కార్యకర్తలు నినాదాలతో ఓరెత్తించారు. ఈ కార్యక్రమంలో మీర్ పెట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల శ్రీ కామేష్ రెడ్డి, శ్రీ కీసర గోవర్ధన్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ శ్రీమతి ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, డి.ఈ.ఈ శ్రీ.వెంకన్న, ఎ.ఈ.ఈ శ్రీ.శ్రీనివాసులు, మేనేజర్ శ్రీ చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆర్.ఓ శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మీ, పంతంగి మాధవి,మీర్ పెట్ మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్,నాయకురాళ్ళు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సెంట్రల్ లైటింగ్ ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.